జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW. DASHANEWS .COM
సోమవారం
22 12 2025
సంపుటి 1 సంచిక 31
పేజీలు : 05
RNI : TGTEL/25/A4195

విలేకరులు కావలెను
నిత్య నూతన ఒరవడితో నిజాలను నిర్భయంగా అందిస్తూ, ప్రత్యేకంగా వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న దశ పత్రికలో భాగమయ్యేందుకు తెలంగాణ రాష్ట్రంలోని ఆసక్తిగల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ ఆర్.సీ.ఇన్చార్జులు
మండల రిపోర్టర్స్ క్రైమ్ రిపోర్టర్లు
7337546647
(మీ వివరాలను వాట్సప్‌లో పంపగలరు)

## 'జీ రామ్ జీ' బిల్లుకు
# రాష్ట్రపతి ఆమోదం



**దశ, న్యూఢిల్లీ:**
మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) స్థానంలో కేంద్రం తీసుకు వచ్చిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)' (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆదివారంనాడు ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. గతంలో 100 రోజులు పని దినాలు కల్పించిన ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానంలో 125 రోజుల పాటు గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన వారికి పనిదినాలు కల్పించే లక్ష్యంతో కేంద్రం 'వీబీజీ రామ్ జీ' బిల్లును తెచ్చింది. ఇటీవల ముగిసిన పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 'వీబీజీ రామ్ జీ' బిల్లును పార్లమెంటు ముందుకు కేంద్రం తీసుకువచ్చింది. సమావేశాల చివరిరోజు లోక్‌సభలో 8 గంటల చర్చ అనంతరం బిల్లుకు ఆమోదం లభించింది. వెంటనే రాజ్యసభకు పంపి 4 గంటల చర్చ అనంతరం మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపారు. చర్చకు తగిన సమయం ఇవ్వలేదంటూ విపక్షాలు రాజ్యసభలో వాకౌట్ చేశాయి. ఉభయసభలు ఆమోదించిన ఈ బిల్లును రాష్ట్రపతి ఆదివారంనాడు ఆమోదించడంతో బిల్లు చట్టంగా మారింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో
## సీపీ సజ్జనార్ సంచలన నిర్ణయం

**దశ, హైదరాబాద్ :**



తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తి స్థాయి ఛార్జిషీట్‌కు సిట్ చీఫ్, హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆదేశించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో సిట్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని విచారించాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. ఈ కేసు సుప్రీంకోర్టు పరిధిలో ఉందని.. ఈ నేపథ్యంలో అందరూ జవాబుదారితనంతో

మిగతా 2వ పేజీలో




# నదీ జలాల కోసం
# మరో ఉద్యమం..

- నేను చనిపోవాలని శాపాలు పెట్టడమే ఈ ప్రభుత్వం లక్ష్యం .
- తోలు తీస్తాం.. ఇవాళ్టి దాక కథ వేరు.. రేపట్నుంచి వేరు..
- తెలంగాణ నదీ జలాలకు బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష .
- బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సంచలన వ్యాఖ్యలు .

"సమైక్యాంధ్రలో మహబూబ్‌నగర్ జిల్లా వివక్షకు గురైందని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సమైక్యాంధ్రలో కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాలు కలిసి మహబూబ్‌నగర్ ప్రాజెక్టుకు ద్రోహం చేశాయని ధ్వజమెత్తారు. తెలంగాణ నదీ జలాలకు బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష అని వ్యాఖ్యానించారు. తెలంగాణపై ఆర్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు మరో ఉద్యమం చేపడదామని పిలుపునిచ్చారు.

**దశ, హైదరాబాద్ :**
ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేతలకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కేసీఆర్. ఈ సమావేశంలో పాలమూరుకు జరిగిన ద్రోహంపైనే చర్చించామని అన్నారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్, 20 ఏళ్లు పాలించిన టీడీపీ.. మహబూబ్‌నగర్ జిల్లాకు ద్రోహం చేశాయని ఆరోపించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీని అసెంబ్లీ వేదికగా ప్రశంసించామని గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ మొత్తాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచానని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోంది? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ కిట్ పథకాన్ని కూడా కాంగ్రెస్ సర్కార్ ఎందుకు నిలిపివేసిందని నిలదీశారు. బస్తీ దవాఖానాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం

మిగతా 2వ పేజీలో



## "హోప్" తో రిలాక్స్ ....!

- ఫెర్టిలైజర్ షాప్ నుంచి రిహాబిటేషన్ సెంటర్ వరకు...
- సరదాగా మొదలైన తాగుడు జీవితాన్ని కూల్చేసింది?
- మార్పు తర్వాత మిషన్‌గా మారిన డీ–అడిక్షన్ ప్రయాణం
- "హోప్" రిహాబిలిటేషన్ సెంటర్ ఛైర్మెన్ పడిగపాటి ప్రవీణ్ రెడ్డి ప్రత్యేక ఇంటర్వ్యూ

4వ పేజీలో



### హైడ్రా కమిషనర్ రంగనాథ్ గన్‌మెన్ కృష్ణచైతన్య ఆత్మహత్యయత్నం

హైడ్రా కమిషనర్ రంగనాథ్ గన్‌మెన్ కృష్ణచైతన్య హైదరాబాద్ నగర శివారు హయత్‌నగర్‌లోని తన నివాసంలో ఆదివారం ఉదయం తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యయత్నం చేసుకున్నారు.

2

# మహిళలకు గుడ్ న్యూస్..

## తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం..!



**దశ, హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా ప్రయాణికులకు ప్రత్యేక కార్డులు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఆదివారం ప్రజా భవన్‌లో ఆర్టీసీ, బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో పలు కీలక అంశాలపై చర్చించారు.

**లాభాల్లోకి ఆర్టీసీ: మల్లు భట్టి విక్రమార్క**
మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని వ్యాఖ్యానించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రూ.255 కోట్ల ట్రిప్స్ పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. పీఎం ఈ డ్రైవ్ కింద హైదరాబాద్‌కు 2,800 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయని, నిజామాబాద్, వరంగల్‌కు 100 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించామని తెలిపారు. ఆర్టీసీ పీఎఫ్ బకాయిలు రూ.1,400 కోట్ల నుంచి రూ.660 కోట్లకు తగ్గించామని పేర్కొన్నారు.



# గ్రామం గెలిచింది...
# పార్టీ బలం పెరిగింది

### ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ రాజకీయ జైత్రయాత్ర



గ్రామపంచాయతీ ఎన్నికల్లో మంచిరెడ్డి ధ్వయం వ్యూహాలకు ఘన విజయం
32 సర్పంచ్ స్థానాలతో పార్టీకి బలమైన ఆధిక్యం
ఇబ్రహీంపట్నం గడ్డ.... బీఆర్ఎస్‌కు అడ్డా...!

5వ పేజీలో



# ఫోన్ ట్యాపింగ్ కేసులో సీపీ సజ్జనార్ సంచలన నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి**

వ్యవహరించాలని స్పష్టం చేశారు. మరోవైపు ఈ కేసులో కీలకంగా ఉన్న ప్రభాకర్ రావును గత 10 రోజులుగా కస్టోడియల్ విచారణలో ఉన్నారు. ఈ విచారణలో ఆయన నుంచి కీలక సమాచారాన్ని రాబట్టినట్లు సిట్ అధికారులు ఇప్పటికే గుర్తించారు. తొలుత చార్జీషీట్ వేసి.. అనంతరం కేసుతో సంబంధమున్న వారందరిని విచారించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. రాజకీయ నాయకులతో పాటు ఉన్నతాధికారులను సైతం విచారించేందుకు సిట్ తగిన ఏర్పాట్లు చేస్తోంది. ఈ కేసులో నిందితుడు ప్రభాకర్ రావును సిట్ చీఫ్ ప్రభాకర్ రావు విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ కేసులో ఇప్పటి వరకు నిందితులను ఏసీపీ, డీసీపీ, జాయింట్ సీపీ స్థాయి అధికారులు విచారించారు. కమిషనర్ స్థాయిలో అధికారి.. నిందితుడిని విచారించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

# సాగు సర్వే పేరుతో రైతులకి మళ్ళీ 'భరోసా' పంగనామం!

- *కాంగ్రెస్ ప్రభుత్వంపై సూర్యాపేట జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేష్ నిప్పులు*




**దశ, శాలిగౌరారం:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సాగు సర్వే పేరుతో మరోసారి రైతులను మోసం చేయడానికి కుట్ర పన్నుతోందని బిజెపి జిల్లా సూర్యాపేట కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన మండల నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ, యాసంగి పంటకు అందాల్సిన రైతు భరోసా నిధులను ఎగ్గొట్టడానికే ఈ కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు.

**ఎకరాకు 15 వేల హామీ ఏమైంది?**

ఎన్నికల ముందు ఎకరానికి 15,000 రూపాయలు ఇస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక కేవలం 12,000 రూపాయలతో రైతులను మభ్యపెడుతోందని ఆయన మండిపడ్డారు. గతంలో భూ సర్వే నెపంతో రెండు సీజన్ల రైతు భరోసాను ఎగ్గొట్టిన ప్రభుత్వం, ఇప్పుడు యాసంగి పెట్టుబడి సాయం విషయంలోనూ అదే పంథాను అనుసరిస్తోందని ఆరోపించారు.

**ఎన్నికల్లో గుణపాఠం తప్పదు**

రైతులను, నిరుద్యోగులను అబద్ధపు వాగ్దానాలతో నమ్మించి వంచించిన ఈ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని రమేష్ హెచ్చరించారు. రాబోయే సహకార సంఘం ఎన్నికల్లో, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. 2029లో ఈ అబద్ధాలకోరు ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి పంపడం ఖాయమని స్పష్టం చేశారు. సాగు సర్వేను సాకుగా చూపి రైతుల హక్కులను కాలరాస్తే సహించేది లేదని, వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోడరాజు, గోని గణేష్, చిప్పలపల్లి అంజయ్య, రేబ్బ ఉమేష్, గంట యాదయ్య మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి: రూ. 50 వేల చెక్కు పంపిణీ

**దశ, అడ్డగూడూర్:** ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) కొండంత అండగా నిలుస్తోందని యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎండి షకిల్ పాషా అన్నారు. కోటమర్తి గ్రామానికి చెందిన ఎర్ర సోమలక్ష్మికి మంజూరైన 50,000 రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆయన ఆదివారం బాధితురాలికి అందజేశారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ఆర్థిక సాయం మంజూరైందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా షకిల్ పాషా మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం నుండి సాయం అందేలా కోమటిరెడ్డి సోదరులు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారని తెలిపారు. తమ గ్రామానికి చెందిన బాధితురాలికి ఆర్థిక సాయం అందేలా సహకరించిన మంత్రికి, ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గునిగంటి ఉమేష్, కప్పే నరేష్, కందుల పవన్, ననుమాస రాజు, కిషోర్, నజీర్ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్క్ అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్



**దశ, హయత్ నగర్ :** కాలనీలో ఉన్న ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, హరిత వాతావరణంలో జీవించేలా పార్క్‌లు కీలక పాత్ర పోషిస్తాయని, ఈ పార్క్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి పిల్లలు, మహిళలు, వృద్ధులు అందరూ సురక్షితంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆంధ్రాకేసరి నగర్‌లో కాలనీవాసులతో కలిసి పార్క్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాలనీవాసులు సూచించిన మరికొన్ని కాలనీ సమస్యలను కూడా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవి శంకర్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సత్య మూర్తి, శ్రీనివాసులు, నర్సింహా, నీలాకాంటేశ్వరా రావు, క్రిష్ణ, మరియు బీజేపీ నాయకులు, కాలనీవాసులు మరియు స్థానిక యువకులు పాల్గొన్నారు.

# డీజే లకు అనుమతి లేదు: ఎస్ ఐ అజయ్ కుమార్



**దశ నడిగూడెం:** నూతనంగా గెలుపొందిన టువంటి సర్పంచ్ లు మరియు వార్డ్ నెంబర్స్ ఈ రోజు ప్రమాణ స్వీకారకార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం మండలంలో డీజే లకి ఎటువంటి అనుమతి లేదు. ఎవరైనా డీజేలు పెట్టినట్లయితే కోర్టు ఆదేశానుసారం చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చియడం జరుగుతుంది మరియు డీజే వాహనాన్ని, సంబందించిన వ్యక్తి పై న చర్యలు తీసుకుని బడతాయిఅని నడిగూడెం మండల ఎస్ ఐ అజయ్ కుమార్ తెలియ చేశారు. కావున మండల ప్రజలు మరియు సర్పంచులు వార్డ్ మెంబర్లు ఇట్టి విషయాన్ని గమనించి మీ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోగలరుఅని తెలియ చేశారు.

# ఐఎఫ్‌టియు జాతీయ సమావేశాలకు కొత్తగూడెం బృందం




**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** ఈనెల 20 21 తేదీలలో బీహార్ రాష్ట్రం కేహల్గామ్ లో జరిగే ఐఎఫ్టియు జాతీయ జనరల్ కౌన్సిల్ కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ప్రతినిధి బృందం పాల్గొన్నారు. ఈ సమావేశాలకు ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే.సారంగపాణి, జె.సీతారామయ్య, రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఎన్.సంజీవ్, జిల్లా కోశాధికారి మల్లికార్జునరావు పాల్గొన్నారు. సమావేశాలకు సంబంధించిన ప్రకటనను ఆదివారం విడుదల చేశారు. ఈ జనరల్ కౌన్సిల్లో సింగరేణి పర్మినెంట్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై చర్చించడం భవిష్యత్తు కర్తవ్యాలని రూపొందించుకోవడం కార్యకలాపాల రిపోర్టుపై సమీక్ష చేసుకోవడం జరిగిందని స్థానిక నాయకులు తెలిపారు. కనీస వేతనం 30 వేలు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ జనరల్ కౌన్సిల్లో సింగరేణి దేశవ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్యపై పోరాటాలు నిర్వహించాలని ఆ క్రమంలో ఈ జనరల్ కౌన్సిల్ ఇచ్చిన పిలుపులో భాగంగా పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలియచేశారు. ఈ జనరల్ కౌన్సిలకు 14 రాష్ట్రాల నుండి 250 మంది ప్రతినిధులు హాజరైనట్టు చెప్పారు. రెండు రోజులపాటు అనేక అంశాలపై కార్మికుల సమస్యలపై నాలుగు లేబర్ కోడ్ లపై, నూతన చట్టాలపై, చట్ట సవరణలపై చర్చించి రేపు బిజెపి ప్రభుత్వం మానవజాతి అననానికి, కార్పోరేట్ శక్తుల పెంపుకే కృషి చేస్తుందని దీనికి వ్యతిరేకంగా కార్మిక కర్షక మేధావులతో ఐక్య ఉద్యమాలు చేయాలని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వంపై పోరాడాలని పిలుపునిచ్చినట్లుగా వారు వివరించారు.



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని TCS ప్రక్కన జిమ్ & ఫిట్నెస్ సెంటర్ జీవీ ఫిట్నెస్ ఆరేనా ను టిపిసిసి సభ్యులు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు జీ వెంకటప్రసాద్, రవిరాజ్, మరియు నాయకులు కోరే జంగయ్య, పాండు రంగారెడ్డి, పల్లె గోపాల్ గౌడ్, పల్లె రజనీకాంత్ గౌడ్, బండ రాజు, మైపాల్, ప్రభాకర్ రెడ్డి, పల్లె శ్రీకాంత్ గౌడ్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.-(దశ, ఆదిభట్ల).

# వైద్య శిబిరానికి విశేష స్పందన

- *సత్య సాయి బాబా సేవ సమితి, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారం తో దాదాపు 250 మంది కి ఉచితంగా వైద్య పరీక్షలు*



**దశ, ఓయూ :** నాచారం లో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. శ్రీ వెంకటేశ్వర భక్త సమాజం లో నిర్వహించిన వైద్య శిబిరం లో సత్య సాయి బాబా సేవ సమితి, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారం తో దాదాపు 250 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించడమే కాకుండా కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాల అందచేశారు. ఉచితంగా వైద్యం, మందులు మరియు కంటి అద్దాలు అందించడంపై స్థానికంగా ఉన్న పేద ప్రజలు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నాచారం అధ్యక్షుడు బండల సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు సింగిరికొండ నరసింహ, ప్రధాన కార్యదర్శి బొగ్గారపు రమేష్, కోశాధికారి ఎగిన భాస్కర్, ఉపాధ్యక్షుడు గౌరి శెట్టి నరేందర్, సలహాదారులు జూలూరి శ్రీనివాస్, ఎం.రమేష్, జాయింట్ సెక్రటరీ గుండా మహేశ్వమూర్తి, మీడియా కోఆర్డినేటర్ ఆకుతోటి హరిష్ , కార్యవర్గ సభ్యులు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రేమ్ కుమార్, సాయి బాబా, శ్రీశైలం, డా. రాజేంద్ర ప్రసాద్, డా. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలను జర పట్టించుకోండి

- *మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీటర్ మునిగడప వెంకటేశ్వర్లు*



దశ, భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్మశాన వాటిక రహదారిని శుభ్రపరచాలని స్మశాన వాటికలో చేతిపంపు, మినీ బోరును రిపేర్ చేసి స్మశాన వాటిక కొచ్చే వారికి అందుబాటులో ఉంచాలని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక స్మశాన వాటికలో జరుగుతున్న అంతిమ సంస్కారానికి వెళ్లిన మునిగడప వెంకటేశ్వర్లు ఆ ప్రాంతాలను పరిశీలించి అక్కడ ప్రజలు చర్చించుకుంటున్న విషయాలను గమనించి ఈ సమస్యల గురించి మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గోదం వాగు బ్రిడ్జి పక్క నండి పోయే దారికి ఇరువైపులా ఒకవైపు మలవిసర్జన మరొకవైపు చెత్తాచెదారం చాపల, కోళ్ల వ్యర్థాలను పడేయడం వల్ల ముక్కులకు గుడ్డలు కట్టుకొని వెళ్లవలసిన పరిస్థితి దాపరించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శానిటేషన్ వారి నిర్లక్ష్యం కారణంగా పాలకులు విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందని, తక్షణమే శానిటేషన్ అధికారులు స్పందించి స్మశాన వాటిక రహదారులు శుభ్రపరచలని, అంతిమ సంస్కారానికి వచ్చే వారికి అక్కడ నీటి వసతి కల్పించాలని శానిటేషన్ అధికారులకు మునిగడప వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ గన్‌మెన్ కృష్ణచైతన్య ఆత్మహత్యయత్నం

- *బెట్టింగ్ యాప్, గేమింగ్ యాప్‌లో ఆడి డబ్బులు పోగొట్టుకోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు*




**దశ, హయత్ నగర్ :** హైడ్రా కమిషనర్ రంగనాథ్ గన్‌మెన్ కృష్ణచైతన్య హైదరాబాద్ నగర శివారు హయత్‌నగర్‌లోని తన నివాసంలో ఆదివారం ఉదయం తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యయత్నం చేసుకున్నారు. దాంతో అతడిని కుటుంబ సభ్యులు హుటాహుటిన ఎల్బీ నగర్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. అతడికి వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించారు. అతడి పరిస్థితి విషమంగా వైద్యులు వెల్లడించారు. ఆర్థిక సమస్యల కారణంగానే కృష్ణచైతన్య ఆత్మహత్యకు యత్నించినట్లు సమాచారం. అయితే తమకు ఎటువంటి ఆర్థిక సమస్యలు లేవని కృష్ణచైతన్య కుటుంబ సభ్యులు స్పష్టం చేశారు. కృష్ణచైతన్య ఆత్మహత్యాయత్నంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యాప్‌లు, గేమింగ్ యాప్‌ల కారణంగా కృష్ణచైతన్య తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. అతడి జీతంలో అధిక భాగం అప్పులకే వెళ్లిపోతున్నట్లు సమాచారం. ఈ కారణంగా.. ఇటీవల ఇంటి నుంచి అతడు వెళ్లిపోయాడనే ప్రచారం జరుగుతోంది. దాంతో హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని సమాచారం.

స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్....

తన గన్‌మెన్ కృష్ణ చైతన్య ఆత్మహత్యకు యత్నించిన ఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. ఈ విషయాన్ని సంచలనం చేయవద్దని కోరారు. ఎల్బీనగర్ కామినేనిలో చికిత్స పొందుతున్న కృష్ణ చైతన్యను ఇవాళ ఉదయం కలిశానని తెలిపారు. కృష్ణ చైతన్య బతికే ఉన్నాడని.. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని వెల్లడించారు. సర్జరీ జరుగుతోందని.. బతికే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు.

దాదాపు రెండేండ్ల క్రితం బెట్టింగ్ యాప్‌లు/గేమింగ్ యాప్‌లో ఆడి డబ్బులు పోగొట్టుకోవడంతో కృష్ణ చైతన్య ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డాడని రంగనాథ్ తెలిపారు. అయితే విధుల్లో మాత్రం అతను బాగానే ఉంటాడని స్పష్టం చేశారు.

# నదీ జలాల కోసం మరో ఉద్యమం..

**మొదటి పేజీ తరువాయి**

చేశారు. కాంగ్రెస్ రైతులను రాచి రంపాన పెడుతోందని మండిపడ్డారు. ప్రతిపక్షంగా మన బాధ్యతను నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. మరో 20 రోజుల్లో పాలమూరులో భారీ బహిరంగ సభ పెడతామని కేసీఆర్ పేర్కొన్నారు.

**నేను చనిపోవాలని శాపాలు పెట్టడమే ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న పాలసీ: కేసీఆర్**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్నా ఒక్క కొత్త పాలసీని కూడా తీసుకురాలేదని విమర్శించారు. నన్ను దూషించడం, నేను చనిపోవాలని శాపాలు పెట్టడమే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానమని ధ్వజమెత్తారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కష్టపడిన వారికి అభినందనలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మంచి ఫలితాలను సాధించిందని పేర్కొన్నారు. అధికార పార్టీకి ఉన్న ప్రజా వ్యతిరేకత ఈ ఎన్నికల ఫలితాల్లో కనిపించిందని చెప్పారు. పార్టీని గెలిపించడం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. గర్వంతో ఎగిరిపడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఒకప్పుడు యూరియా రైతుల ఇంటికి, చేను వద్దకు డైరెక్ట్‌గా వచ్చేదని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు యూరియా బస్తా కోసం రైతు కుటుంబమంతా లైన్‌లో నిలబడే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు.

**తోలు తీస్తాం.. ఇవాల్టి దాక కథ వేరు.. రేపట్నుంచి వేరు..**

పాలమూరు జిల్లాకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ అధినేత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్ల నుంచి మౌనంగా ఉన్నానని.. ఇక తప్పనిసరి పరిస్థితి అని బయల్దేరానని తెలిపారు. అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్రాన్ని ఎండగడతానని పేర్కొన్నారు. పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో గ్రామగ్రామాన ప్రజా ఉద్యమాలు చేస్తాం.. బహిరంగ సభలు పెడతామని తెలిపారు. వాటికి తానే స్వయంగా హాజరవుతానని తెలిపారు. ప్రజాక్షేత్రంలో నిష్క్రియ ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. ఇవాల్టి దాకా వేరు కథ.. రేపట్నుంచి వేరే.. తోలుతీస్తామని హెచ్చరించారు.

మేం అడ్డం పొడువు మాట్లాడి, కారుకూతలు కూసి ఏదో చేస్తామంటే ఇక నడవదని అన్నారు. ఇవాల్టి దాకా వేరు కథ.. రేపట్నుంచి వేరే.. తోలుతీస్తామని హెచ్చరించారు. ప్రజల్లో ఎక్కడికక్కడ నిలబెడతామని అన్నారు.

తొందరపడి ఏ పని చేయట్లేదని.. అక్కసుతో మాట్లాడట్లేదని కేసీఆర్ తెలిపారు. అనేక రకాల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉందని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు రాష్ట్రం మొత్తానికే ముప్పు వచ్చే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు ఒకరకంగా పోయాం.. ఇక తప్పేటట్లు లేదు.. తెలంగాణ కోసం ఎవరితోనైనా కొట్లాడతామని స్పష్టం చేశారు. భయపడమని అన్నారు. రాష్ట్రాన్ని రక్షించుకోవాలని.. మా కండ్ల ముందే ఇంత దుర్మార్గం జరుగుతుంటే కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉండాలని ప్రశ్నించారు.

జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..



## ఆశ్రమం నుంచి యువతి అదృశ్యం

**దశ ఓయూ:** ఓ యువతి అదృశ్యమైన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం తార్నాక లోని ఆర్డీఎస్ శక్తి సదన్ లో ఆశ్రయం పొందుతున్న వి లక్ష్మీ ప్రసన్న(18) ఈనెల 17న ఆశ్రమం నుంచి తప్పించుకుని వెళ్లారు. ఇప్పటికి తిరిగి రాలేదు. ఈ మేరకు ఆశ్రమ నిర్వాహకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తునట్లు ఎస్సై పేర్కొన్నారు. కాగా ఈ యువతి కి మతిస్థిమితం సరిగా లేదని, గతంలో పలు పర్యాయాలు ఆశ్రమంలో ఉండలేక పారిపోయిన సంఘటనలు ఉన్నాయన్నారు.



# ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం



**దశ సూర్యాపేట ప్రతినిధి:** ప్రపంచ ధ్యాన దినోత్సవ సందర్భంగా ఆదివారం సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రంలో సామూహిక ధ్యానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ యోగ గురువు చాడ పాపిరెడ్డి మాట్లాడుతూ ధ్యానం అనేది మనసుకు ఒక మంచి వ్యాయామం దీనిలో మనం ఆధ్యాత్మిక స్వయం లేదా ఆత్మతో అనుసంధానం అయి ఆత్మ యొక్క సుగుణాలను అనుభూతి చేసుకుంటాం అన్నారు. అలాగే ధ్యానంలో మనం భగవంతుడు అనగా పరమాత్మతో అనుసంధానం అయి వారి సుగుణాలను పొందుతాము అన్నారు. మనం ఎంత ఎక్కువ ధ్యానం చేస్తే,అంత సానుకూలంగా, స్వచ్ఛంగా, శక్తివంతంగా తయారవుతాము అన్నారు. మన ఆలోచనలు, భావాలు వైఖరిలో అపారమైన సానుకూల మార్పులకు వస్తాయి అన్నారు.

ధ్యానం మన మానసిక రోగ నిరోధక శక్తిని అంతర్గత బలాన్ని పెంచుతుందన్నారు. అలాగే జీవితములోని వివిధ ప్రతికూల పరిస్థితులనుండి మనల్ని రక్షిస్తుందన్నారు. మనం క్రమం తప్పకుండా ధ్యానం చేసినప్పుడు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అర్థం చేసుకోవడం కూడా సులభం అవుతుందనీ, ధ్యానం మనల్ని ఆధ్యాత్మిక జ్ఞాన స్వరూపంగా చేస్తుందన్నారు. రోజు ధ్యానం చేయడం వలన మనోనిగ్రహం పెరగడం గమనించవచ్చని అంతేకాకుండా ఆందోళన కూడా తగ్గడం గమనించవచ్చు అన్నారు. ధ్యానం వలన మానసిక ఒత్తిడి తగ్గుతుందనీ తద్వారా వ్యాధి తీవ్రత తగ్గుతుందన్నారు. నేడు అనేక మానసిక సమస్యల వలన వచ్చే వ్యాధుల్లో ధ్యానం తప్పక పనిచేసే సాధనంగా మనం భావించవచ్చు అన్నారు.

విద్యార్థులు ధ్యానం చేయడం ద్వారా వారి యొక్క మానసిక పరిణతి,మానసిక వికాసం అనేది కూడా పెరుగుతుందనీ,అందువల్ల వారు వారి పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం జరుగుతుందన్నారు. ధ్యానం అనేది రెగ్యులర్ గా ప్రాక్టీస్ చేయడం వల్ల విద్యార్థుల్లో క్రియేటివ్ ఇంటెలిజన్స్ అనేది పెరుగుతుందనేది తద్వారా వారి విద్యను అభ్యసించే పద్ధతిలో మార్పులు, పరీక్షలలో అధిక శాతం ఉత్తీర్ణులు అవడం జరుగుతుంది కాబట్టి అందరూ ధ్యానం చేయండి ఆరోగ్యంగా ఉండండి. అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు పాపిరెడ్డి తో పాటు సాధకులు భాస్కరాచారి, వీ లింగయ్య, మల్లారెడ్డి, సుధాకర్,గోరెంట్ల శ్రీనివాస్, కళ్యాణి,సుజాత, శ్రీదేవి ఉమా మురళీకృష్ణ కృష్ణారెడ్డి, బాలకృష్ణ, సరిత, పద్మ, కళావతి, వీరశేఖర్, సునీత, రజిత శ్రీనివాస్ మొదలగు సాధకులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల్లో నూతన శిఖరాలను అధిరోహిస్తున్న ఓయూ





**దశ ఓయూ:** సమర్థవంతమైన నాయకత్వంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సులతో ఉస్మానియా యూనివర్సిటీ నేడు నూతన శిఖరాలను అధిరోహిస్తుందనీ ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. నరేష్రెడ్డి అన్నారు. ఈ మేరకు జెనెటిక్స్, బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో 'సుస్థిర అభివృద్ధి కోసం బయోటాక్నాలజీ ఆవిష్కరణలు2025 అనే ఆంశంపై గత రెండు రోజులుగా ఓయూలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు ముగిసింది. ఈ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిధిగా ఓయూ రిజిస్ట్రార్ ప్రొ నరేష్ రెడ్డి, గౌరవ అతిధిగా ఐసిఏఆర్ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డా. సుందరం, ప్రొ. ఎం. సత్యనారాయణ స్వామి, ఓఎస్టీ ప్రొ జితేంద్రకుమార్, సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ విజ్ఞులత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి దిశగా జరుగుతున్న బయోటెక్నాలజీ పరిశోధనల్లో అంతర్జాతీయ సహకారాన్ని ఓయూ కొనసాగిస్తుందన్నారు. రెండు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సులో 490 మంది ప్రతినిధులు పాల్గొని ప్రపంచంలోని శాస్త్రీయ అన్వేషణలు, భవిష్యత్ సుస్థిర పరిష్కారాలపై చర్చించారు. దీంతో పాటుగా 21 మౌఖిక ప్రదర్శనలు, 177 పోస్టర్ ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ ప్రొ సురేఖావాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సింగం ప్రశాంత్, అధ్యాపకులు, పీహెచ్ఎ విద్యార్థులు, పీజి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్ లో పేటవాసికి 34వ ర్యాంక్

### ఆల్ ఇండియా స్థాయిలో సాధించిన నీతుశ్రీ



**దశ, సూర్యాపేట ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ గాయత్రిల కుమార్తె డాక్టర్ నీతు శ్రీ ఎయిమ్స్(Aiims) డి ఎం న్యూరాలజీ విభాగంలో ఆల్ ఇండియా 34 ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ పేదలకు వైద్యం అందించేలా నీతు శ్రీ కష్టపడి చదవడం జరిగిందన్నారు. ఆల్ ఇండియా 34 ర్యాంకు సాధించడం గర్వంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. కష్టపడితే సాధించలేనిది అంటూ ఏదీ లేదని అది నీతుశ్రీ చేసి చూపించారని అన్నారు. ఈ సందర్భంగా నీతుశ్రీ మాట్లాడుతూ ఒక ప్రణాళిక ప్రకారం చదివితే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు ఆమెను అభినందించారు.



## ఘనంగా అయ్యప్ప పడి పూజ

**దశ, ఓయూ:** సాయి గుప్త గురుస్వామి, సంతోష్ ల చిలకలగూడలోనీ నివాసంలో అయ్యప్ప అయ్యప్ప స్వామికి అభిషేకం, అయ్యప్ప పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో వారి బృందం అయ్యప్ప స్వాములు భజన పాటలు పడుతూ అయ్యప్ప పడిపూజలో పాల్గొన్నారు. పడి పూజకు అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అయ్యప్ప భజనలు చేస్తూ తన్మయత్వం పొందారు. అన్నదాన ప్రభువు కుటుంబ సభ్యులు మంగమ్మ, రసజ్ఞ, కొండూరి లక్ష్మీనారాయణ గుప్తా గురుస్వామి, రమేష్ గురుస్వామి బృందం స్వాములు ఎల్.ఎల్.బి శ్రీను, రైల్వే శ్రీనివాస్, స్వరాజ్, చరణ్ గౌడ్, బాబా అశోక్,శ్రీను మామ, సింగం రవి, బుల్లెట్ భాస్కర్, మల్లికార్జున్, వీరప్ప, మదన్ చారి, మహేష్, గోపి, తరుణ్, లలిత్తో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టీటీఎస్సీఐఏ సర్వసభ్య సమావేశం విజయవంతం




**దశ ఓయూ:** తెలంగాణ టైప్రైటింగ్, షార్ట్హ్యాండ్ మరియు కంప్యూటర్ ఇన్స్టిట్యూట్స్ అసోసియేషన్ (టీటీఎస్సీఐఏ) 5వ సర్వసభ్య సమావేశం హైదరాబాద్లో ఘనంగా జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 500 మంది సభ్యులు ఈ సమావేశానికి హాజరై, కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్గా నిర్వహించారు. ఉదయం 8:30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం పూర్తి విజయవంతమైంది.

సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అసోసియేషన్ ఛైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ వెంకట్ రావు బల్మూరి మాట్లాడుతూ, టైప్రైటింగ్ నైపుణ్యం నేర్చుకోవడం వల్ల కంప్యూటర్పై నిపుణత, వేగవంతమైన పనితీరు సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వం టైపిస్ట్, స్టెనో ఉద్యోగాలను రద్దు చేసిన నేపథ్యంలో వాటిని పునరుద్ధరించేందుకు తాను నూటికి నూరు శాతం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రియతమ ముఖ్యమంత్రి అభిమతంతో యువ నాయకులకు పూర్తి స్వేచ్ఛ లభించిందని, ఏ సమస్య వచ్చినా పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం మాట్లాడిన శ్రీ శ్రీశైలం, ఏ సమస్య ఎదురైనా ఖంగారు పడవద్దని, తాను పూర్తిగా అండగా నిలుస్తానని సభ్యులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా కుమారి సుప్రిక కూచిపూడి నృత్యంతో గణపతి తాళం ప్రదర్శించి, సభికులను ఆనందంలో ముంచెత్తింది. సమావేశంలో పాత కమిటీని రద్దు చేసి, కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎన్నికల అధికారి శ్రీ సత్యనారాయణ ప్రకటించిన కొత్త కమిటీలో శ్రీ జి.కె. సాగర్ రెడ్డి అధ్యక్షుడిగా, శ్రీ ముహమ్మద్ మసూద్ అలి ప్రధాన కార్యదర్శిగా, శ్రీ పూర్ణ చందర్ రాజు కోశాధికారిగా ఎన్నికయ్యారు. మిగతా సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ప్రతి సమావేశంలోనూ కొనసాగుతున్న సంప్రదాయం మేరకు గత 5 సంవత్సరాలుగా స్టేట్ టాపర్స్గా నిలిచిన టైప్రైటింగ్, షార్ట్హ్యాండ్ విద్యార్థులను సత్కరించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ముహమ్మద్ మసూద్ అలి వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు జామిన్ అలి, మాలన్ బీ జ్ఞాపకార్థం నగదు బహుమతులు, మెమెంటోలు అందజేశారు. అలాగే ఆ విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకొచ్చిన గురువులను శాలువాలతో సత్కరించారు.

ఈ సమావేశం అసోసియేషన్ సభ్యుల్లో ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో టైప్రైటింగ్, షార్ట్హ్యాండ్ నైపుణ్యాల పరిరక్షణకు కృషి చేస్తామని నాయకులు ెలిపారు.

## ఉపాధి హామీపై 'కేంద్ర' బుల్డోజర్...

# పేదల హక్కులపై దాడికా? ప్రజాస్వామ్యంపై కుట్రకా?

**– సత్యనారాయణ గుండ్లపల్లి, కన్వీనర్,TPCC లీగల్ సెల్**

**దశ, రంగారెడ్డి :** భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA) నేడు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, కుటిల విధానాల వల్ల అస్తిత్వ సంక్షోభంలో పడింది. ఇది కేవలం ఒక సంక్షేమ పథకం కాదు——పేదవాడికి రాజ్యాంగం కల్పించిన "పని చేసే హక్కు". అలాంటి చట్టాన్ని నేటి కేంద్ర ప్రభుత్వం నిధుల కోతలు, ఏకపక్ష నిర్ణయాలతో నెమ్మదిగా సమాధి చేసింది
ఇది అభివృద్ధి విధానం కాదు...
ఇది గ్రామీణ భారతంపై నిశ్శబ్ద యుద్ధం.

**హక్కు నుంచి- భిక్షగా మార్చింది**

ఆగస్టు 2005లో యూపీఏ ఛైర్పర్సన్ సోనియా గాంధీ, ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టం పేదవాడిని భిక్షాపాత్రుడిగా కాకుండా హక్కుదారుడిగా మార్చింది.
పని కావాలని అడగడం అతని హక్కు.
15 రోజుల్లో పని ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి చెల్లించాల్సిందే——ఇది చట్టం.
కానీ గత 11 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం నిధులు తగ్గిస్తూ, చట్టస్ఫూర్తినే నిర్వీర్యం చేస్తోంది. ఇప్పుడు కొత్త నిబంధనల పేరిట ఈ హక్కును పూర్తిగా తుడిచిపెట్టే ప్రయత్నం జరుగుతోంది. పార్లమెంట్ చర్చలు లేకుండా, ప్రతిపక్షాలను సంప్రదించకుండా తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నాయి.

**మహాత్మా గాంధీజీ పేరు తీసివేత: రాజకీయ కక్షసాధింపే**

గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా మహాత్మా గాంధీ గారి పేరుతో ఈ పథకం రూపొందింది. కానీ గాంధీజీ పేరును తొలగించడంలో ప్రభుత్వ ఉద్దేశం ఏమిటి? పేరు మార్చితే పేదవాడి ఆకలి తీరుతుందా?

**గాంధీజీని తుడిచేయడం అంటే——**
**దేశ చరిత్రను తుడిచేయడమే...**
గ్రామీణ పేదవాడిని అవమానించడమే.
ఇది పరిపాలనా నిర్ణయం కాదు, రాజకీయ ద్వేషానికి నిదర్శనం.
పంచాయతీల అధికారాల హత్య
ఉపాధి హామీ పథకానికి ప్రాణం గ్రామసభ - గ్రామ పంచాయతీ.

**ఏ పని చేయాలి? ఎక్కడ చేయాలి? ఎప్పుడు చేయాలి?**

ఈ నిర్ణయాలు గ్రామాలే తీసుకునేవి. కానీ ఇప్పుడు ఢిల్లీ నుంచే ఆదేశాలు.
ఏసీ గదుల్లో కూర్చున్న అధికారులు గ్రామ మట్టిని, కూలీల అవసరాలను ఎలా అర్థం చేసుకుంటారు?
Demanddriven విధానాన్ని తీసేసి.. Allocationdriven విధానాన్ని తెచ్చారు.
ఇది కేవలం విధాన మార్పు కాదు—— 73వ రాజ్యాంగ సవరణపై నేరుగా దాడి.

**రాష్ట్రాలపై భారం:సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం**

ఇప్పటివరకు కేంద్రం భరించిన ఖర్చును ఇప్పుడు 60:40 నిష్పత్తిలో రాష్ట్రాలపై మోపడం ఏమిటి?
GST బకాయిల కోసం ఇప్పటికే రాష్ట్రాలు ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నాయి.
అలాంటి పరిస్థితుల్లో ఈ అదనపు భారం మోపడం అంటే——
పథకం అమలు కాకుండా చేయడానికే చేసిన కుట్ర.
ఇది సహకార సమాఖ్య కాదు... కేంద్ర నియంతృత్వం.

**60 రోజుల నిషేధం:ఆకలిపై ప్రయోగం**

వ్యవసాయ సీజన్ పేరుతో 60 రోజులు ఉపాధి పనులు నిలిపివేయడం అత్యంత అమానుషం. కూలీకి పని అవసరం క్యాలెండర్ను చూసి రాదు.
అవసరాన్ని బట్టి వస్తుంది. వర్షాభావం ఉన్నప్పుడు, వ్యవసాయ పనులు లేనప్పుడు—— ఆ 60 రోజులు పేదవాడు ఆకలితో ఉండాలా?
ఇది సంక్షేమమా? లేక శిక్షమా?

**సాంకేతికత పేరిట పేదల వేధింపులు**

డిజిటల్ అటెండెన్స్, ఫేషియల్ రికగ్నిషన్, ఆధార్ లింకింగ్——
వినడానికి బాగున్నా, క్షేత్రస్థాయిలో ఇవి బయటకు తోసే ఆయుధాలు.
సిగ్నల్ లేని గ్రామాలు, పనిచేయని సర్వర్లు...
పని చేసినా జీతం రాని పరిస్థితి ఇది అవినీతి నివారణ కాదు.
లబ్ధిదారులను తగ్గించే కుట్ర.

**వలసల పెరుగుదల:ప్రమాద ఘంటిక**

ఉపాధి హామీతో గ్రామాల నుంచి వలసలు తగ్గాయి.
ఇప్పుడు పథకం బలహీనపడితే——
పల్లెలు ఖాళీ అవుతాయి.
నగరాలు మురికివాడలతో నిండిపోతాయి.
ఇది సమతుల్య అభివృద్ధికి గట్టి దెబ్బ.

**ముగింపు: పేదల పక్షాన పోరాటం ఆగదు**

ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ పార్టీది కాదు——
ఇది దేశ గ్రామీణ పేదల జీవనాధారం.
పేదల హక్కులను కాలరాసే ప్రతి ప్రయత్నాన్ని కాంగ్రెస్ కార్యకర్తలుగా తీవ్రంగా ప్రతిఘటిస్తాం.
ఇరవై ఏళ్ల క్రితం ఈ హక్కును సాధించాం.
ఈరోజు దాన్ని కాపాడుకోవడానికి కూడా అంతే గట్టిగా పోరాడతాం.



## ఢిల్లీ పీఠం కదలాలి... గ్రామీణ పేదవాడికి న్యాయం జరగాలి.



## చీదరించుకున్న వారే.. ఆదరిస్తున్నారు

**హోప్ డి అడిక్షన్ లో శిక్షణ జీవితాల్లో వెలుగులు... సురేష్ , పరకాల (హోప్ సెంటర్ లో మారిన వ్యక్తి)**

తాను మద్యానికి బానిసై కుటుంబాన్నీ, ఆర్థికంగా చాలా నష్టపరిచాను. ఈ క్రమంలో నేను నన్ను మా కుటుంబ సభ్యులు హోప్ డి అడిక్షన్ సెంటర్ను ఆశ్రయించి సుమారు 25 రోజులు కౌన్సిలింగ్ ఇప్పించారు మధ్యానికి బానిసైనా నేను జీవితాల్లో ఎన్నో చిదరింపులకు గురయ్యాను ప్రస్తుతం హోప్ కౌన్సిలింగ్ లో శిక్షణ అనంతరం చిదరించుకున్న వారంతా నన్ను ఆదరిస్తున్నారు. తనలాగా ఎవరు వ్యసనాల బారిన పడకుండా తనకు తోచిన విధంగా సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాను. ఎవరు కూడా కావాలని వ్యసన పరులు కారు. పరిస్థితి మారుస్తుంది. కానీ వాటిని తట్టుకోనిలబడితే జీవితంలో ఎదగవచ్చు. ఇది నా నమ్మకం నన్ను జీవితంలో మంచిగా ముందుకు నడిపించేందుకు కృషి చేసిన హోప్ యాజమాన్యానికి ధన్యవాదాలు.

# "హోప్"తో రిలాక్స్ ....!

- ❖ ఫెర్టిలైజర్ షాప్ నుంచి రిహాబిటేషన్ సెంటర్ వరకు...
- ❖ సరదాగా మొదలైన తాగుడు జీవితాన్ని కూల్చేసింది?
- ❖ మార్పు తర్వాత మిషన్‌గా మారిన డీ–అడిక్షన్ ప్రయాణం
- ❖ "హోప్" రిహాబిలిటేషన్ సెంటర్ చైర్మెన్ పడిగపాటి ప్రవీణ్ రెడ్డి ప్రత్యేక ఇంటర్వ్యూ

**EXCLUSIVE INTERVIEW**




### ప్రవీణ్ రెడ్డి మాటల్లో ...

కానీ కాలం గడిచే కొద్దీ ఆ సరదా తనపై నియంత్రణ కోల్పోయింది.

వ్యాపారం నిర్లక్ష్యం, కుటుంబంతో విభేదాలు, ఆర్థిక గందరగోళం —

ఒకదాని తర్వాత ఒకటి జీవితంలో చీకట్లు నిండాయి.

ఫెర్టిలైజర్ షాప్... నమ్మకం... మోసం

వ్యసనం పెరిగిన రోజుల్లో ఫెర్టిలైజర్ వ్యాపారం తీవ్రంగా దెబ్బతింది.

షాప్‌లో ఉన్న బాకీలు వసూలు కాకపోవడం,

రిహాబిటేషన్‌లో ఉన్న సమయంలో కొందరు కావాలనే బాకీలు ఎగ్గొట్టడం —

ఇవి ఆర్థికంగా, మానసికంగా తీవ్ర దెబ్బగా మారాయి.

"వ్యసనం నన్ను మాత్రమే కాదు...

నాపై నమ్మకం పెట్టుకున్న వ్యవస్థనే కూల్చేసింది"

### రిహాబిటేషన్ సెంటర్... మూడు నెలలు... ఒక మలుపు....

పరిస్థితి చేయి దాటడంతో కుటుంబ సభ్యుల నిర్ణయంతో ప్రవీణ్ రెడ్డి రిహాబిటేషన్ సెంటర్‌లో చేరారు.

మూడు నెలల పాటు సాగిన కౌన్సిలింగ్, డీ–అడిక్షన్ థెరపీ అతని ఆలోచనా విధానాన్నే మార్చేసింది.

"తాగుడు సమస్య కాదు...

దాని వెనుక ఉన్న ఖాళీ, ఒత్తిడే అసలు కారణం అని అక్కడే అర్థమైంది"

అది కేవలం మద్యం మానేయడమే కాదు —

తనను తాను తిరిగి కనుగొనడం.

చెన్నై TTkలో ట్రైనర్‌గా అవకాశం

రిహాబిటేషన్ అనంతరం ప్రవీణ్ రెడ్డిలో వచ్చిన మార్పును గమనించిన నిర్వాహకులు

చెన్నైలోని TTkలో ట్రైనర్‌గా అవకాశం కల్పించారు..

వ్యసనాన్ని అనుభవించిన వ్యక్తిగా

ఇతరులకు కౌన్సిలింగ్ ఇవ్వడం ప్రారంభించారు.

"పుస్తకాలకంటే నా అనుభవమే నా సిలబస్"

— ప్రవీణ్ రెడ్డి



**దశ, వరంగల్ :** వ్యసనపరులలో మార్పు తీసుకువచ్చేందుకు ప్రవీణ్ రెడ్డి తెలంగాణలోని వరంగల్ జిల్లా హనుమకొండలో హోప్ డి అడిక్షన్ సెంటర్ తో ముందుకు వచ్చారు. వ్యసనాలతో తాను, తన కుటుంబం పడిన ఇబ్బందులు ఎవరు కూడా ఇదేవిధంగా ఇబ్బందులు పడకూడదన్న తపనతో అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతో ఈ "హోప్" డి అడిక్షన్ సెంటర్ 2022లో స్థాపించారు. అప్పటికే ఆర్థికంగా ఫెర్టిలైజర్ దుకాణాల్లో చాలా నష్టం వచ్చింది. అనంతరం హైదరాబాదులోని ఓ సెంటర్లో కౌన్సిలింగ్ తీసుకున్నాను. మూడు నెలల డి అడిక్షన్ ట్రీట్మెంట్ నా జీవితంలో ఒక రీభర్త్ "పునర్జన్మ" అనంతరం వరంగల్ లోని ఓ సెంటర్లో నాలుగు సంవత్సరాలు కౌన్సిలర్ గా పనిచేసి అనంతరం చెన్నైలో టిటికే లో ట్రైనింగ్ తీసుకున్నారు. జీవితంపై హోప్ ఉండాలి.. అదే నమ్మకం అదే హోప్ అనే సంస్థ ఉద్దేశ్యం . హోప్ ను స్థాపించడానికి తాను పడిన శ్రమ అంతా ఇంతా కాదు. ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని సమాజంలో చివాట్లు చిదరింపులను తట్టుకొని ముందడుగు వేయడం అంటే అతిశయోక్తి కాదు. ప్రస్తుత సమాజంలో ఎవరేమనుకుంటారో అని తప్పులు మీద తప్పులు చేసుకుంటూ పోతున్న ప్రజలకు ఇటువంటి సాహసం ఒక కనువిప్పుగా మారుతుంది . తనను చిదరించుకోవడానికి తాను చేసిన తప్పులు ఉన్నాయి కాబట్టి అని గ్రహించడమే పెద్ద మార్పు. ఈ క్రమంలో హోప్ ఫౌండేషన్ లో ఇద్దరు కౌన్సిలర్లతో ఒక ఫిజీషియన్, మరొక జెనరల్ డాక్టర్ను అందుబాటులో ఉంచుతూ సెంటర్ ను నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం కౌన్సిలింగ్ సెక్షన్తో ప్రారంభమై నాణ్యమైన ఫుడ్డు తో పాటు పేషెంట్లను ఎప్పటికప్పుడు వైద్యులకు చూపిస్తూ మందులను అందజేస్తే ఎంతోమందికి మార్గదర్శకుడిగా మారాడు మార్కెట్లో కొంతమంది తనపై ఒత్తిడి తీసుకు వస్తున్నప్పటికీ ఎక్కడ వెనక్కి తగ్గకుండా సమాజ సేవే లక్ష్యంగా అతి తక్కువ ఫీజులతో వ్యసనపరులలో మార్పు తీసుకువచ్చేందుకు హోప్ సంస్థతో ముందుకు వెళ్తున్నారు ప్రవీణ్ రెడ్డి రానున్న రోజుల్లో మరింత మందిని దారిలోకి తీసుకువచ్చి వరంగల్ జిల్లాలోనే మంచి పేరు తీసుకువచ్చి ముందుకు వెళ్లారని ఆశిద్దాం.....





జీవితంలో కొన్నిసార్లు తప్పులు సరదాగా మొదలవుతాయి.

కానీ అవే తప్పులు అలవాట్లయితే... అలవాట్లు వ్యసనమైతే...

ఆ వ్యసనం జీవితం మొత్తాన్ని మింగేస్తుంది.

ఇది పుస్తకాల్లోని కథ కాదు.

ఇది పడిగపాటి ప్రవీణ్ రెడ్డి జీవితంలో జరిగిన నిజం.

సోషల్ డ్రింక్ నుంచి వ్యసనం వరకు

ఫెర్టిలైజర్ షాప్ నిర్వహిస్తూ, కుటుంబ బాధ్యతలు మోస్తూ సాగుతున్న జీవితం.

స్నేహితులతో కలిసి "సోషల్ డ్రింక్"గా మొదలైన మద్యం అలవాటు, తెలియకుండానే రోజువారీ అవసరంగా మారింది.

"నాకు నేనే చెప్పుకున్న మాట ఒకటే...

ఇది సరదా మాత్రమే... నేను కంట్రోల్‌లోనే ఉన్నాను"

— ప్రవీణ్ రెడ్డి

### వ్యక్తిగత మార్పు నుంచి సామాజిక బాధ్యతకు

తన జీవితాన్ని నాశనం చేసిన వ్యసనం ఇతరుల జీవితాలను కూడా నాశనం చేస్తోందన్న నిజం అతడిని కదిలించింది.

అక్కడే ఒక నిర్ణయం తీసుకున్నారు —

"నేను బయటపడగలిగితే...

ఇంకొందరినైనా బయటకు తీసుకురావాలి"

ఆ ఆలోచన నుంచే

రిహాబిటేషన్ సెంటర్ ఫౌండేషన్ స్థాపన.

డీ–అడిక్షన్ సెంటర్... ఒక మిషన్

ఈ రోజు ప్రవీణ్ రెడ్డి స్థాపించిన డీ–అడిక్షన్ సెంటర్

కేవలం చికిత్స కేంద్రం కాదు.

అది ఒక రీస్టార్ట్ ప్లాట్‌ఫామ్.

వ్యసనం వెనుక కారణాలపై కౌన్సిలింగ్

కుటుంబ సభ్యుల భాగస్వామ్యం

స్కిల్ డెవలప్‌మెంట్

రీ–ఇంటిగ్రేషన్ సపోర్ట్

ఇవి అన్నీ కలిపిన హోలిస్టిక్ రిహాబిటేషన్ మోడల్.

సందేశం స్పష్టం

"తాగుడు మనల్ని చెడ్డవాళ్లను చేయదు...

కానీ మన జీవితాన్ని మన చేతుల నుంచే లాక్కుంటుంది"

ఫెర్టిలైజర్ షాప్ నుంచి రిహాబిటేషన్ సెంటర్ వరకు సాగిన

ఈ ప్రయాణం ఒక వ్యక్తి కథ మాత్రమే కాదు.

ఇది వేల మందికి హెచ్చరిక,

మరికొందరికి ఆశ.

**వ్యసనం ముగింపు కాదు...
మార్పుకు మొదలు**

4 సంవత్సరాలు క్రితం నేను ఈ సెంటర్ పెట్టినప్పుడు నా దగర పెద్దగా ఆస్తులు లేవు. కానీ గట్టి నమ్మకం హోప్ ఉంది. అందుకే దీనికి హోప్ అని పేరు పెట్టాను. వ్యసనపరుడిని సమాజం చిత్కరించుకుంటుంది. కానీ వాడు ఒక రోగి అనిఎవరూ గుర్తించరు. వారికి సరైన మార్గదర్శకత్వం ఇస్తే వారు కూడా నాలాగే సమాజంలో గౌరవంగా బతకగలరని నిరూపించడమే నా ఉద్దేశం . ఒకటి చెబుతాను వ్యసనం మమ్మల్ని తాత్కాలికంగా ఆనందపరుస్తుందేమో కానీ అది మీ కుటుంబాన్ని రోడ్డున పాడేస్తుంది. మీరు నమ్ముకున్న వృత్తిని దైవాన్ని గౌరవించండి. పొరపాటున అలవాటులో పడితే బయటకు రావడానికి సిగ్గు పడకండి. సహాయం కోరడం బలహీనత కాదు. అది మీ ధైర్యం నేను నా సర్వస్వాన్ని కోల్పోయి మళ్లీ నిలబడగలిగాను. చీకటి తర్వాతే వెలుగు ఉంటుంది అనేది నా జీవిత సత్యం.

**ఇతర వివరాలకు:
పడిగపాటి ప్రవీణ్ రెడ్డి
87121 92108
97010 01933**






జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..






WWW.
DASHANEWS
.COM







# గ్రామం గెలిచింది...
# పార్టీ బలం పెరిగింది

## ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ రాజకీయ జైత్రయాత్ర

### గ్రామపంచాయతీ ఎన్నికల్లో మంచిరెడ్డి ధ్వయం వ్యూహాలకు ఘన విజయం
### 32 సర్పంచ్ స్థానాలతో పార్టీకి బలమైన ఆధిక్యం
### ఇబ్రహీంపట్నం గడ్డ.... బీఆర్ఎస్‌కు అడ్డా...!



**ఓడిపోయిన అభ్యర్థులకు అండగా...**

పార్టీ నుంచి పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులలో పలువురు ఓడిపోయినప్పటికీ వారికి పార్టీతోపాటు తాము అండగా ఉండాలని భరోసా ఇస్తున్నారు. విజయాపజయాలు సహజమైనప్పటికీ నియోజకవర్గంలో కొంతమేర నాయకుల నుంచి బెదిరింపులు కూడా వస్తున్నాయని కార్యకర్తలు మంచిరెడ్డి దృష్టికి తీసుకు వచ్చిన నేపద్యంలో రాబోయేది కేసీఆర్ సర్కార్ అప్పటివరకు కాస్త ఓపికంగా ఉండండి అంటూ బంటి ఇస్తున్న ధైర్యానికి ఓడిపోయాం అన్న బాధ కంటే బంటి భావిస్తూ ధైర్యాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్తుందని పలువురు నాయకులు సర్పంచులు ఓడిపోయిన అభ్యర్థులు వివరిస్తున్నారు.

**దశ, రంగారెడ్డి :**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ రాజకీయ పట్టు మరింత బలపడింది. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో తండ్రి-తనయులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి (బంటీలు) రూపొందించిన వ్యూహాలు విజయవంతమయ్యాయి. గ్రామస్థాయిలో పార్టీ క్యాడర్‌ను సమర్థంగా సమన్వయం చేస్తూ సర్పంచ్ స్థానాల సాధనలో కీలకంగా వ్యవహరించారు. గ్రామాల్లో ప్రజలతో నేరుగా మమేకమై, గత ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం ద్వారా ఓటర్లను ఆకట్టుకున్నారు. తాగునీరు, రహదారులు, రైతు సంక్షేమం, పింఛన్ల వంటి అంశాలపై జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు.ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 75 స్థానాలకు గాను టీఆర్ఎస్ పార్టీ మొత్తం 32 సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుని రాజకీయంగా స్పష్టమైన ఆధిక్యాన్ని చాటింది. ఈ ఫలితాలు రాబోయే ఎన్నికలకు దిశానిర్దేశం చేస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**గ్రామస్థాయి రాజకీయాల్లో టీఆర్ఎస్ పట్టు..**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గ్రామపంచాయతీ ఎన్నికలు బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా మలుపు తిరిగాయి.

మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి నేతృత్వంలో గ్రామాల్లో చేపట్టిన ప్రచారం పార్టీకి భారీ విజయాన్ని అందించింది. స్థానిక సమస్యలపై స్పష్టమైన అవగాహనతో అభ్యర్థులను ఎంపిక చేయడం విజయానికి ప్రధాన కారణంగా మారింది.



**ఎందుకు ఫలించింది టీఆర్ఎస్ వ్యూహం?..**

గ్రామస్థాయిలో బలమైన క్యాడర్, అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్త,గత ప్రభుత్వాల సంక్షేమంపై స్పష్టమైన ప్రచారం, స్థానిక సమస్యలపై ఫోకస్. నాయకత్వం-క్యాడర్ మధ్య సమన్వయం.

**గెలుపు కోసం అహర్నిశలు కృషి...**

నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ, తమకున్న కార్యకర్తలను కాపాడుకోవడం కోసం మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి (బంటి ) అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారనడంలో సందేహం లేదు. పార్టీ అధికారంలో లేకపోయినా పార్టీ కార్యకర్తలకాగ్ అండగా అభ్యర్థులకు ముందు ఉండి నడిపించిన సేవకుడిగా మంచి నాయకుడిగా మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి నిలిచారులో సందేహం లేదు. ఇదే విషయాన్ని పార్టీ గుర్తించినట్లు సమాచారం. ఎన్నికల సమయంలో ఎన్నో అవరోధాలు అడ్డంకులు ఎదురవుతున్న కార్యకర్తల మనోధైర్యాలను పెంచుతూ పార్టీ నీ ముందుకు నడిపించారనడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్ లు నిర్వహిస్తూ అభ్యర్థులకు భరోసా ఇచ్చిన ప్రశాంత్ రెడ్డి తమ విశ్వాసం ప్రజల్లో ఎలా ఉందో నిరూపించుకున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరైనా వస్తారు కానీ కష్టకాలంలో పార్టీకి అండగా ఉండడం కార్యకర్తలకు ఎంత అవసరమో అదే కార్యకర్తలను కాపాడుకోవడం కోసం మంచి రెడ్డి కుటుంబం చేస్తున్న కృషి అంతకంటే ఎక్కువ ఉంది. ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ ప్రజా ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి దీటుగా మంచి రెడ్డి ప్రచారం ముందుకు వెళ్ళింది. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు మోసపూరిత హామీలతో ముందుకు రావడం వాటిని వివరిస్తూ రైతుల వద్దకు, ప్రజల వద్దకు వెళ్లడంతో గ్రామాల్లో బిఆర్ఎస్ కు పట్టు మరింత లభించినట్లయింది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీకి పెద్ద సంఖ్యలో స్థానాలు గెలవడం చరిత్రగా మారుతుంది. ప్రభుత్వ వైఫల్యాలపై తెలంగాణ పల్లెలు ఇచ్చిన తీర్పును చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉంది.

**హెచ్చరికలకు దీటుగా ముందుకు....**

అధికార పార్టీ లో ఉన్న కొంతమంది నాయకులు కార్యకర్తలు గ్రామాల్లోని బిఆర్ఎస్ కార్యకర్తలు పై, సర్పంచ్ అభ్యర్థులపై వార్డు సభ్యులపై అనేక రకాలుగా వత్తిళ్లు తీసుకువచ్చారు. అయినా కూడా మంచిరెడ్డి ముందు ఉన్నారు. మీకు ఎటువంటి సమస్య ఉన్న తాను ఉంటానని హామీ ఇచ్చారు. ఒక్క ఫోన్ కాల్తో మీ సమస్య తీర్చే విధంగా ముందుంటానని స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రచారంలో భాగంగా చేస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి వచ్చిన మద్దతు అంతా కాదు. ఎమ్మెల్యే ఎలక్షన్లలో పాల్గొన్న విధంగా ప్రజలు గ్రామ సర్పంచి ఎన్నికల్లో వాడవాడల గుంపులుగా తిరుగుతూ కేసీఆర్ ప్రభుత్వంలో చేసిన పనులను వివరిస్తూ చేసిన కృషి మంచిరెడ్డికి దక్కిందటంలో సందేహం లేదు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ల తోపాటు నియోజకవర్గ నాయకులు కూడా హాజరై పార్టీకి మరింత వైభవం తీసుకొచ్చారు.

చివరగా మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి తన తండ్రి 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసిన ఎక్కడ కూడా ఎమ్మెల్యే తనయుడుగా గౌరవం పోనిచ్చుకోకుండా కార్యకర్తల్లో ఒకడిగా కార్యకర్తలకు అండగా ఉంటూ చాక చక్యమైన వ్యూహాలతో గ్రామ గ్రామాన టిఆర్ఎస్ పార్టీకి మరింత ఊపు తీసుకువచ్చే విధంగా నియోజకవర్గంలో 32 సర్పంచి స్థానాలను కైవసం చేసుకోవడానికి మంచి రెడ్డి కుటుంబ సభ్యులు చేసిన కృషి అంతా ఇంతా కాదు.

నియోజకవర్గంలో మొత్తం 75 గ్రామపంచాయతీలకు కాను టిఆర్ఎస్ పార్టీ 32 సర్పంచ్లను కైవసం చేసుకుంది. అధికార పార్టీలో పోటీ చేసిన 75 గ్రామ పంచాయతీల గాను 32 సర్పంచ్లు మాత్రమే కైవసం చేసుకోగా, బీజేపీ ఎనిమిది , సిపిఎం ఒకటి స్వతంత్రులు ఇద్దరు సర్పంచ్ల విజయం సాధించారు. అధికారం లేకపోయినా తాము ప్రజలకు దగ్గరగా ఉన్నామని ఇది ఒక సంకేతంగా ఉంది. సారు, కారు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో జోరు. అనే నినాదంతో విజయం సాధించిన అనంతరం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సర్పంచులు విజయం పొందిన వారు తండ్రి, తనయులను కలిసి ధన్యవాదాలు తెలుపుతున్నారు.



